(PRGI NO: APTEL / 2023 / 88653)
పబ్లిక్ వ్యూ
తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న పబ్లిక్ వ్యూ తెలుగు దినపత్రికకు అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిపోర్టర్లు కావలెను.

మీ రెజ్యూమ్ కింద వాట్సాప్ నెంబర్ కు పంపండి
9701132982

(PRGI NO: APTEL / 2023 / 88653)

పబ్లిక్ వ్యూ

తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 2 సంచిక : 130 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి మంగళవారం 27 జనవరి 2026 వెల : 5/-రూ॥

VOLUME :2 ISSUE :130 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI TUE 27 JANUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆధ్వర్యంలో 'ఎట్ హోమ్'
- వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్
- ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం
- కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు

- మిగతా2లో

బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడై పోతాడా?

జోగి రమేశ్ పై వాసంశెట్టి ఫైర్

- కల్తీ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన జోగి రమేశ్
- ఏ ప్రమాణానికైనా సిద్ధమన్న రమేశ్
- అడ్డంగా దొరికిపోయి దొంగ ప్రమాణాలు చేస్తే ఎలాగన్న వాసంశెట్టి

- మిగతా2లో

చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

- మిగతా2లో



భారత్‌తో మాది చారిత్రక బంధం

రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- భారత రిపబ్లిక్ డే
- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

- మిగతా2లో

భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

తగ్గనున్న కార్ల ధరలు!

- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

- మిగతా2లో

అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్

- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి.

వివరాలు 2లో..

కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

పబ్లిక్ వ్యూ డెస్క్:అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం

- మిగతా2లో

అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

- మిగతా2లో

ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

వివరాలు 2లో..

రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్ము
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా



ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

ఢిల్లీ : గణతంత్ర వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము.. ముఖ్య అతిథులతో కలిసి సంప్రదాయ 'రాష్ట్రపతి బగ్గీ'లో కర్తవ్య పథ్కు చేరుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరిం చిన అనంతరం, 21 గన్ సెల్యూట్తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించిం ది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పా ల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వా॒నెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా. ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్లతో అది ఆకర్ష ణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్ర దాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్ర తిబింబించింది. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ! ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్సూ టస్కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు.
ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు.

ఆకట్టుకున్న సిందూర్

'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ఈ సారి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి బ్యాటిల్ అరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్' థీమ్తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి.

రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్ను పక్కనపెట్టి కర్తవ్యపథ్లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు.నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు.
భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్లు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.
ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి.

భారత్తో మాది చారిత్రక బంధం

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.
ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..తగ్గనున్న కార్ల ధరలు!

విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీూ)పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశ్రీష్టవతీ శీట ఖశ్రీశ్రీ ఎముఖశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు.
ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. బెయిల్పై విడుదలైన తర్వాత ఏ ప్రమాణానికైనా సిద్ధమని చెప్పడంపై వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. "కల్తీ మద్యంతో పాటు అగ్రిగోల్డ్ కేసులో కూడా సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీసీ కార్డు వాడినంత మాత్రాన జోగి రమేశ్ అమాయకుడైపోతాడా అని నిలదీశారు. వైసీపీ చేసిన పాపాలకు దేవుడు వారిని 11 సీట్లకే పరిమితం చేశాడని సుభాష్ విమర్శించారు. జోగి రమేశ్ 83 రోజుల పాటు జైలులో ఉన్నారని, 8+3=11 అవుతుందని ఎద్దేవా చేశారు.

సంపాదకీయం

బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ-దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి-సిరా, అనురాగం - అను - రాగం, సామ్బశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలానాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు.ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠి, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమి నిర్వహించిన అనువాదకుల వర్క్షాప్లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ దూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి- అచ్ఛీ- కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమి సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమి సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరపున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్థమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమి ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా లోక్ భవన్ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన హోం మంత్రి అనిత

నక్కపల్లి, (పబ్లిక్ వ్యూ)జనవరి 26:నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా యజ్జల వెంకటనారాయణ రాజుకు రూ. 1,43,502, పి. సత్య అశ్వినికి రూ. 1,28,144, చి. రాము తల్లికి రూ. 1,52,290, కీర్తి సురేష్?కు రూ. 54,481, డి. శ్రీనుకు రూ. 92,226, టి. శివశంకర్?కు రూ. 41,084, పి. మల్లేశ్వరికి రూ. 61,795 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అనిత అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. చీణూ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

విశాఖ ఫార్మాసిటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

పరవాడ (పబ్లిక్ వ్యూ) జనవరి 26: విశాఖ ఫార్మాసిటీ లో రాంకీ కమర్షియల్ క్లబ్ ఆవరణలో సోమవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం సిటీ ఎండి డా"పీపీ లాల్ కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సంస్థ ఉద్యోగులు నిర్వహించిన పెరేడ్ పలువురుని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో

విశాఖ ఫార్మాసిటీ ఉద్యోగులు, సంస్థ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- ఫిబ్రవరి 27న స్వామి వారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం
- ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది
- అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరగనుంది
- ఉత్తరాంధ్ర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు
- సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాల నిర్వహణ....మంత్రి అనిత

నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జనవరి 26:అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అధికారులతో మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఉన్న ఏకైక ఆలయం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమని మంత్రి గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రోజురోజుకు ఉపమాక ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో (లైటింగ్) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనేరులో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తిరుమల తిరుపతి నుండి స్వామివారి లడ్డు ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని, నెలరోజుల పాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మార్చి మొదటి వారం నుంచి ప్రతిరోజూ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించాలని పోలీసులను మంత్రి అనిత ఆదేశించారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఉపమాక గ్రామ ప్రజలు హోం మంత్రి అనితను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రేవుపోలవరంలో మాఘ పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జూఖఎం చైర్మన్ లు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణ్ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవరపు సత్యనారాయణ, ఉమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనపర్చిన కానిస్టేబులు కి ఉత్తమ పురస్కారం.

నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జనవరి 26. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గంపల బంగారికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వహిస్తూ ఇప్పటికే పలుమార్లు అవార్డులు అందుకున్న గంపల బంగారి మరోసారి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలవరం గ్రామానికి చెందిన గంపల బంగారిని గ్రామస్తులు అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గంపల బంగారి తెలిపారు.

బిగ్ హెల్ప్ వారి ఆర్థిక సాయంతో షెటిల్ కోర్ట్ ప్రారంభం

నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జనవరి 26. వేంపాడు ఉన్నతపాఠశాలలో సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు హాజరు కాగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిగ్ హెల్ప్ వారి ఆర్థిక సహకారంతో ఆటలపోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది.తదనంతరం పాఠశాలలో 3.50లక్షలతో నిర్మించబడిన షెటిల్ కోర్ట్ ను గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థుల సమక్షంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి ఏడిద నూకరత్నం మరియు పాఠశాల వైస్ చైర్మన్ శ్రీమతి అయినంపూడి రాణి గారు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామపెద్దలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వరలక్ష్మి గారిని అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ మణి రాజు గారు ,అప్పలరాజుగారు, గ్రామస్థులు రాంబాబు గారు,నాగరాజు గారు,పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బాలికల ఎస్సీ ఎస్టీ హాస్టల్ లో ఘనంగా77వ రాజ్యాంగ దినోత్సవం.

పరవాడ (పబ్లిక్ వ్యూ) నవంబర్ 26:అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బాలికల ఎస్సీ ఎస్టీ హాస్టల్లో రియా ఫౌండేషన్ చైర్మన్, డివిఎంసి రాష్ట్ర కమిటీ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండి రాజు ఆధ్వర్యంలో సోమవారం 77వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడంతో పాటు పిల్లలతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు .

కార్యక్రమంలో ఎండి రాజు మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న వర్గాలు, జాతులు, కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ ఒక్కటిగా ఉండేలా చేసే ఘనత మన రాజ్యాంగానిదేనని కొనియాడారు. ఎన్నో సవరణలు జరుపుకున్నప్పటికీ పీఠిక స్వరూపం మారలేదని అంత ఉన్నతంగా మన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ చైర్మన్, కె ,ఎస్, జవహర్ కి, పుట్టినరోజు సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో వార్డెన్ సుజాత, ప్రెస్ రిపోర్టర్లు రాధాకృష్ణ, ఈశ్వరరావు, రియా ఫౌండేషన్ టీం సభ్యులు , వసతి గృహ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29న పరవాడలో చుక్క అక్కులు తాత తీర్థం.

పరవాడ (పబ్లిక్ వ్యూ) జనవరి 26: అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో భీష్మ ఏకాదశి పురస్కరించుకొని ఈనెల 29 గురువారం కీర్తిశేషులు చుక్క అక్కులు తాత తీర్థం సీతారామ కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండపం అధినేత గండి నమోబాబు సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుండి చిడతలు, గరిడీలు, చిటికెల భజనలు, సప్త స్వర భక్తి గీతాంజలి వారిచే సంకీర్తనలు, ప్రసన్న కూచిపూడి నాట్య కళాశాల వారిచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు, భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు నమో బాబు తెలిపారు. కావున భక్తులు, ప్రజలు, చుక్క వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించాలని కోరారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....

చోడవరం (పబ్లిక్ వ్యూ)జనవరి 26: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం నిర్వహణలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందన సమర్పణ కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరుపుకొనుటకు అధికారికంగా రాజ్యాంగ అమలు కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంస్థ,ప్రతి పౌరుడు విధిగా దేశభక్తి కలిగి, క్రమశిక్షణతో రాజ్యాంగాన్ని గౌరవించవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా జనవరి1,సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ వస్త్రదారణ, భరతనాట్యం, కూచిపూడి, రంగోలి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డి.మాల్యాద్రి,బి.పిచ్చమ్మ, కళాశాల అధ్యాపకులు ఐ క్యు ఎ సి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, వి.అప్పలనాయుడు,డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి ,డాక్టర్ సంధ్యశ్రీ, డాక్టర్ కృష్ణారావు,డాక్టర్ రాధాకృష్ణ ,డాక్టర్ మల్లీబాబు, శ్రీ వెంకటేష్, డాక్టర్ వాసుదేవరాజు, ఆఫీస్ సూపర్డెంట్ శ్రీనివాసరావు, సరస్వతీ,రామలక్ష్మి,కోమల, కామర్స్ శ్రీనివాసరావు, హేమ గణేష్,డాక్టర్ సంతోష్ తదితర అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు....

హోంమంత్రి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.

నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జనవరి 26. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు సోమవారం రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత స్వగృహం నందు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అందజేశారు రాజయ్యపేటలో గల పిక్కి మల్లేశ్వరి కు 61795 రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు , రాజయ్యపేట మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి) పిక్కి దేముడు, యూనిట్ ఇంచార్జ్ వాసపల్లి శివాజీ, మదద రాంబాబు,నక్కపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొంది గుర్రన్న , వాసుపల్లి రాము, పిక్కి కోటి, బొందలవు అప్పలరాజు, తదితరులు కూటమి నాయకులు ఉన్నారు .

నక్కపల్లిలో గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి అనిత

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి.

ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలి.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి...మంత్రి అనిత.

నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) జనవరి 26. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, అధికారులకు మంత్రి అనిత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోం మంత్రి అనిత, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేసి వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

వెన్నెలపాలెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పరవాడ (పబ్లిక్ వ్యూ)జనవరి 26: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామ పంచాయతీ సచివాలయం ఎదుట 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నెల అప్పారావు, గ్రామ కార్యదర్శి భారతిగారు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను, రాజ్యాంగం ద్వారా ప్రజలకు లభించిన హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పైల సత్యనారాయణ, వెన్నెల అయ్యబాబు, పైల రేగారావు, బండారు అప్పారావు, చుక్క సన్యాసిరావు, పైల సన్యాసిరావు (గబాలు), కటారి నాయుడు, బండారు నాయుడు, వెన్నెల సింహాద్రి, మాసవరపు దేముడు నాయుడు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా ఉత్సవాలలో భాగంగా

ముత్యాలమ్మపాలెం బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేయండి. సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు.

పరవాడ (పబ్లిక్ వ్యూ) జనవరి 26: అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా జరుగుతున్న ముత్యాలమ్మపాలెం బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని మత్స్యకార సంఘం నాయకులు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు సోమవారం ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈనెల 29వ తేదీ 30 వ తేదీ లలో భారీ ఎత్తున ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సారాధ్యంలో అనకాపల్లి జిల్లా ప్రభుత్వ యంత్రాంగం , జిల్లా టూరిజం అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా పెద్ద ఎత్తున ముత్యాలమ్మపాలెం బీచ్ లో స్టేజి ప్రోగ్రామ్స్ అద్భుతమైన సంస్కృతి క ప్రదర్శనలు మరియు స్పోర్ట్స్ ధమాకా వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు సాహస క్రీడలు వాటర్ బేసిడ్ మరియు బీచ్ బెస్ట్ రైట్స్ నిర్వహిస్తున్నారు అన్నారు. ఫెస్టివల్ లో ఆకర్షణగా ఫుడ్ మరియు షాపింగ్ మరియు ఫుడ్ స్టాల్స్ మరియు స్త్రీ మార్కెట్ స్టాల్స్ నిలవ నున్నాయని అన్నారు ,స్థానిక కళాకారులచే జానపద పౌరాణిక సాంస్కృతిక కార్యక్రమాలు లో భాగంగా నిర్వహిస్తారని తెలిపారు. తమ గ్రామంలో బీచ్ ఫెస్టివల్ ను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నటువంటి పెందుర్తి శాసనసభ్యులు పంచకల్ రమేష్ బాబు కి ముత్యాలమ్మపాలెం గ్రామపంచాయతీ తరపున మరియు తిక్కవానిపాలెం ,వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, స్థానిక కూటమి నాయకులు అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటకపరంగా ముత్యాలమ్మ పాలెం తీరం ఎంతో అభివృద్ధి చెంది స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు ద్వారా

ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్న శాసనసభ్యులు రమేష్ బాబు కి ఈ ప్రాంత ప్రజలు కూడా రుణపడి ఉంటారని అన్నారు. ముత్యాలముపాలెం బీచ్ బీచ్ ఫెస్టివల్ కు ప్రజలందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి బీచ్ ఫెస్టివలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా ముత్యాలమ్మ పాలెం తీరంలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

పరమాడ మండలం మరియు అనకాపల్లి జిల్లా ప్రజలందరూ కూడా ముత్యాలమ్మ పాలెం బీచ్ ని సందర్శించి ఫెస్టివల్ ను విజయవంతం చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ , ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లు, అర్జిల్లి దేవిరవి, మైలపల్లి అప్పన్న మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, పంచాయతి కార్యదర్శి రజిని, కృష్ణ, అర్జిల్లి అప్పలరాజు, తిక్కవానిపాలెం సర్పంచ్, చేపల మసేను, మెరికి చందర్రావు, ప్రకాశ్ ,ఒలిశెట్టి ,అప్పలరాజు, చింతకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...

చోడవరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

చోడవరం (పబ్లిక్ వ్యూ)జనవరి 26 :ఏళ్ల తరబడి మన పూర్వీకులు స్వతంత్ర సమరయోధులు సాధించి తెచ్చుకున్న భారత దేశ స్వతంత్రాన్ని పటిష్టపరుచుకుంటూ స్వతంత్ర పాలనకే తయారుచేసిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం చోడవరంలో పలుచోట్ల జరిగిన భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమర యోధుల అసలు ఆశయాలు నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ముఖ్యంగా దేశ భవిష్యత్తు నిర్దేశించే యువత యువకులు ఈ విషయంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం తదితరచోట్ల నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ పతాకాలకు వందనం చేశారు. అలాగే చోడవరం పట్టణంలో గల వివిధ ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఆనందంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు....

నంది అవార్డ్స్ -- ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డ్స్ అందుకున్న వి.రవణబాబు

రావులపాలెం (పబ్లిక్ వ్యూ) జనవరి 26::హైదరాబాద్ లో రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నంది అవార్డ్స్ -- ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డ్స్ 2026లో వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా, రావులపాలెం గ్రామానికి చెందిన బెడబుడగ జంగం కులస్తులు వీర్నాల రమణబాబు నంది అవార్డుకు ఎంపికై గౌరవించబడ్డారు.గత 20 సంవత్సరాలుగా రమణబాబు జానపద రంగంలో పగటివేషాలు, బుర్రకథలు, సామాజిక నాటికలు, వీధినాటికలు, రంగస్థల ఏకపాత్రాభినయాలు చేయడం ద్వారా స్థానిక, రాష్ట్ర జాతీయంగా ప్రత్యేక గుర్తింపును పొందారు. అంతేకాక, ఆయన ఆల్ ఇండియా రేడియో, టెలివిజన్ మరియు సినిమా రంగాల్లో చేసిన విశిష్ట సేవలు, సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందించారు.ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సత్తిబాబు గౌడ్, జిల్లా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సత్యప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిద్దె పురుషోత్తం, బుర్ర ఆంజనేయులు తదితరులు ఆయనను అభినందించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు రమణబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన కృషిని కీర్తించారు.వీర్నాల రమణబాబు ప్రజలకు, సమాజానికి చేస్తున్న సేవలు, సాంస్కృతిక రంగంలో ఆయన ప్రత్యేకమైన ముద్ర, ప్రతిభకు ఈ అవార్డు మరింత ప్రోత్సాహం నింపుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

రాజా రాజేశ్వరి ఐటిఐ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాకినాడ, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:స్థానిక రాజా రాజేశ్వరి ఐటిఐ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. అడ్డాల సత్యనారాయణ దేశ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని,ఆ రోజునుంచే భారత్ ఒక సార్వభౌమ,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ ఈ విస్తృత రాజ్యాంగాన్ని రూపొందించిందని పేర్కొంటూ, అందుకే ఆయనను 'భారత రాజ్యాంగ పితామహుడు'గా పిలుస్తారని చెప్పారు.నేడు భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గర్వంగా నిలబడి ఉందని పేర్కొన్న డా.సత్యనారాయణ,రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడంతో పాటు పౌరుల బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. అప్పుడు మాత్రమే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాల గణేష్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషనర్ చైర్మన్ జోహార్ ని కలిసిన: ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ

ఆత్రేయపురం (పబ్లిక్ వ్యూ) జనవరి 26:: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ కొవ్వూరులోని వారి స్వగృహంలో 60వ జన్మదిన శుభాకాంక్షలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,ఆత్రేయపురం పూతరేకుల పుష్పగుచ్ఛంతో ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ ట ఎం.ఎస్.పి ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఇంచార్జ్ డాన్ సూరి మాదిగ, జిల్లా ఎం.ఎస్.సి అధ్యక్షుడు యార్లగడ్డ సత్తిబాబు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, కొత్తపేట నియోజకవర్గ ఎం.ఎస్.పి ఇంచార్జ్ కాపా నాగరాజు మాదిగ పాల్గొన్నారు. అలాగే ఆత్రేయపురం మండల సీనియర్ నాయకులు ముప్పిడి రాజు మాదిగ, రాచర్ల అరుణ్ మాదిగ, పోసిపోయిన రాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ యూత్ నాయకులు యార్లగడ్డ సుధాన్షు, దిగుమర్తి ధనుష్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

జగ్గంపేట విష్ణాలయంలో సుదర్శన యాగం

జగ్గంపేట: (పబ్లిక్ వ్యూ) జనవరి 26:: శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి ఆలయం వద్ద సోమవారం సుదర్శన యాగం నిర్వహించారు. సినీనటుడు రవితేజ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లి భూపతిరాజు రాజ్యలక్ష్మి, భార్య కళ్యాణిల సమక్షంలో పురోహితుల వేదమంత్రాచరణలతో స్వామివారికి పూజ కార్యక్రమాలు, హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వాసు, రవితేజ బంధువులు గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాకినాడ, (పబ్లిక్ వ్యూ) జనవరి 26::కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా నగరంలో సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.నగరంలో చెత్త నిర్వహణ, డ్రెయినేజ్ అభివృద్ధి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంపై చర్యలు కొనసాగుతున్నాయని, తాగునీరు,పారిశుధ్యం,రహదారులు, వీధిదీపాలు,డిజిటల్ సేవలతో స్వచ్ఛమైన -- సురక్షితమైన కాకినాడ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.అదనపు కమిషనర్ కేటీ సుధాకర్,ఎస్ఈ వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్, టిపిఆర్ఓ శైలజతో పాటు అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాకినాడ, (పబ్లిక్ వ్యూ) జనవరి 26::కాకినాడలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.యువత దేశభక్తితో మెలగాలని,స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు దేశ అభివృద్ధికి యువత కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీ లో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలు .

పరవాడ(పబ్లిక్ వ్యూ) జనవరి 26:సింహాద్రి ఎన్టిపిసి లో దేశభక్తి చాటే విధంగా 77 వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అయస్కాంత జెనా, ప్రాజెక్ట్ యొక్క హెడ్, ఎన్టిపిసి సింహాద్రి, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, మరియు వారి కుటుంబాల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐఎస్ఎఫ్ పర్సనల్, రిథమిక్ ప్లాటూన్ దళాలు నుండి గౌరవ వందనం స్వీకరించారు . దేశంలో ప్రజలందరూ, శాంతి నిజంగా ఉండాలని అంటూ జాతి ఐక్యతకు చక్కంగా పావురాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వైభవంని జోడించడం, బాల్ భవన్ మరియు బీబీపీఎస్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఆహుతులు ను అలరించాయి . రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ అయస్కాంత జెనా దేశ స్వతంత్ర సమరయోధులను తలచుకుంటూ సింహాద్రి యొక్క ముఖ్య విజయాలు మరియు విజయవంతమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించడానికి అందరి సహకారాన్ని కోరారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ప్లాంట్ లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు మెరిటరియస్ పురస్కారాలును అందజేశారు. సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండర్ పాటు సీనియర్ ప్రముఖులు, అవార్డులను అందుకున్న వారిని అభినందించారు .వేడుకలలో యు ఎస్ ఎస్ సి, విభాగాల అధిపతులు, సంఘాలు, సంఘాలు మరియు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, దీపికా లేడీస్ క్లబ్ సభ్యులు, మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ లో మెగా రక్తదాన శిబిరం



గండేపల్లి, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో బుధవారం మెగా రక్తదాన శిభిరం నిర్వహించబడుతుందని ప్రో చాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేరు. . ప్రతీ సంవత్సరం తన తల్లి ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి శ్రీమతి నల్లమిల్లి లక్ష్మీరాజ్యం గారి జన్మదినం(ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం- ఫౌండర్స్ డే) సందర్భంగా ఆదిత్య సిబ్బంది మరియు విద్యార్థుల సౌజన్యంతో నిర్వహించబడే ఈ మెగా రక్త దాన శిభిరం ఉదయం 9-30 ని.లకు ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి గారు లక్ష్మీరాజ్యంగారు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.గత 21 సంవత్సరాలుగా 2005సంవత్సరం నుండి ఆదిత్య సూరంపాలెం క్యాంపస్ నందు ప్రతీ సంవత్సరం జనవరి మరియు ఆగష్టు నెలలలో ఈ మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి జిల్లాలో గల ప్రభుత్వ మరియు ప్రముఖ స్వంచంద సంస్థలు బ్లడ్ బ్యాంక్ లు కాకినాడ, రాజమండ్రి,రంపచోడవరం నుండి వస్తారని, ప్రతీ సందర్భంలో ఒక్కొక్క పర్యాయం 1500 యూనిట్లకు తక్కువ కాకుండా ఇవ్వడం జరుగు తుందని, అత్యధిక యూనిట్ల రక్తదానం అందించిన సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డు సైతం ఆదిత్య కైవసం చేసుకున్నదని సతీష్ రెడ్డి తెలిపారు. ఈ మెగా రక్త దానశిబిరం లో 2000యూనిట్లకు తక్కువ కాకుండా ఇవ్వాలని అందుకు విద్యార్థులు సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రో చాన్సలర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న"విద్యార్థులు" వేషధారణలు

కాట్రేనికోన (పబ్లిక్ వ్యూ) జనవరి 26::పెనుమల్లె లక్ష్మీవాడ గుత్తుల రామమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు శిరిగిబత్తిన రాజేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి.భారత దేశానికి స్వాతంత్రఫలాలు సిద్ధించడానికి, దేశ నాయకుల చేసిన త్యాగలాను ప్రతి ఒక్కరు గుర్తు తెచ్చుకోవాలని జాతీయ జెండాను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎగురు వేశారు.స్వతంత్ర సమరయోధులను గుర్తుతెస్తూ విద్యార్థుల వేషధారణ అబ్బురపరిచారు.ఉపాధ్యాయులు విద్యార్థులతో భారతదేశం గర్వించ దగ్గ నాయకులను అందరూ గుర్తు చేసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక వస్త్రాలంకరణతో దేశభక్తి ఆవిష్కృతమైంది.భారతదేశ స్వాతంత్రం ముందు,స్వాతంత్రం తర్వాత అనేక మార్పులు చెందిందని,ఎంతోమంది త్యాగమూర్తులు ఫలమే గణతంత్రమనీ ప్రధానోపాధ్యాయులు అన్నారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా తరగతి గధులను అందంగా అలకరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు నాయకులు చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పెనుమల్లె సర్పంచ్ వంకా ఏడుకొండలు,బంటుమిల్లి సర్పంచ్ గుత్తుల సత్యనారాయణ,ఉప్పాడి సోసైటీ అధ్యక్షులు వంగా వాసు,హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ వంగా సత్తిరాజు,గుత్తుల రవీంద్రనాథ్,ఉపాధ్యయలు గంగరాజు,చంద్రశేఖర్,ఉషారాణి, రుద్రతేజ,ఎస్ యం సి సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా లవకుమార్

జగ్గంపేట, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:జగ్గంపేట మండలం రాజపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వర్తిస్తున్న జి.లవకుమార్ సోమవారం కాకినాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్బంగా ల్యాబ్ టెక్నీషియన్ లవకుమార్ ను రాజపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్.పూజ, డాక్టర్ ఎం.మురళి, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

నాటి స్వాతంత్ర్య వీరుల బాటలో పయనించి దేశసేవలో పునరంకితమవుదాం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:;ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, విశాలమైన రాజ్యాంగంతో, చెక్కుచెదరని విలువలతో నిలిచిన భారతదేశం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక దినమే జనవరి 26 అని ఆయన పేర్కొన్నారు.

సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల వేషధారణలో ప్రదర్శించిన కార్యక్రమాలు అత్యంత అభినందనీయమని కొనియాడారు.

స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను హృదయపూర్వకంగా స్మరించుకుని, వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారి బాటలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే మన దేశ ఆత్మ అని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఘనత అని పేర్కొన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనమంతా ఒక్కటేనని, భారతమాత ముద్దుబిడ్డలమని గుర్తించుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని, నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులుగా దేశ సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

జనార్ధనస్వామి రథం అలంకరణకు వస్త్రాలు అందజేత

ఆలమూరు, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:;నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా భీష్మ ఏకాదశి మహా పర్వదినం రోజు జరగనున్న రథోత్సవానికి రథం అలంకరణ నిమిత్తం అవసరమైన వస్త్రాన్ని మండల కేంద్రంలోని విజయలక్ష్మి క్లాత్ షాప్ , చింత నాగ సత్యనారాయణ మూర్తి కుమారుడు మెహరీశ్వర్ సోమవారం ఆలయ చైర్మన బైరిశెట్టి రాంబాబు, సభ్యులకు అందజేశారు. రూ.15వేల విలువైన వస్త్రాన్ని రథం అలంకరణ కోసం కానుకగా ఇచ్చిన దాతలను ఆలయ చైర్మన్?, అధికారులు అభినందించారు

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

గండేపల్లి, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:
ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు 77వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులచే "వందేమాతరం" గీతాలాపనతో ఈ కార్యక్రమం ప్రారంభమయింది.

తదుపరి జరిగిన కార్యక్రమంలో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి. మరియు ఎన్.ఎస్.ఎస్. విభాగాల వారు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ డా జె.డి. నాయుడు మరియు శ్రీ కె. వి. గణేష్ల ఆధ్వర్యంలో శీ.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ, గణతంత్ర దినోత్సవం యొక్క అర్థాన్ని విద్యార్థులకు వివరిస్తూ, గణతంత్ర దినోత్సవం ద్వారా మనకు లభించిన హక్కులు, బాధ్యతలకు గుర్తెరిగి యువత మన రాజ్యాంగాన్ని అనుసరించాలని తెలిపారు. భారతదేశం భిన్నత్వంతో కూడి ఏకత్వం కలిగిన దేశమని, మన దేశ సమగ్రతకు అందరూ ఐక్యతతో వ్యవహరించాలని సూచించారు.

కళాశాల తరుపున ఢిల్లీ ఎర్రకోటలో కవాతు కు ఎన్నికైన కుమారి పి. నాగశ్రీ, 3 వ సంవత్సరం డేటా సైన్స్, శ్రీ వి.వి.ఎన్.కె. ఎస్. ఆర్. సంజీవ్, 4 వ సంవత్సరం ఇ.ఇ.ఇ. మరియు అమరవతి లో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సి. హెచ్. సాయిరమ్య 2 వ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థులను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం కళాశాల అకడమిక్స్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. సతీష్, డైరక్టర్–అకడమిక్స్ డా।ఎ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి.నరేష్, డీన్–కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఈ.వో. వెంకట రమణ మూర్తి



కొత్తపేట, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:అమలాపురంలోని శ్రీ జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీ పళ్ళాలమ్మ అమ్మవారి దేవస్థానం,గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకట రమణ మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ధర్మదాయ దేవదాయ శాఖ దేవస్థానాల పరిపాలన, సేవా కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల అభివృద్ధిలో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ఆసాదులు, వేదపండితులు ,సిబ్బంది ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

కలెక్టర్ చేతులు మీద అవార్డు అందుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్

కాట్రేనికోన (పబ్లిక్ వ్యూ) జనవరి 26::కాట్రేనికోన మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెయ్యేరు క్షేత్ర సహాయకుడు(ఎఫ్. ఏ) గా పనిచేస్తున్న గుత్తుల శ్రీరామ్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ప్రజలకు ఉత్తమ సేవలు అందించి నందుకు అయన ఈ అవార్డు అందుకున్నారు.ఉత్తమ సేవా అవార్డు అందుకున్న శ్రీరామ్ ను ఎంపీడీవో రాజేశ్వరరావు, ఏపీవో చంద్ర మోహన్, సర్పంచ్ చెల్లి సురేష్,నడింపల్లి సుబ్బరాజు,ఎంపీటీసీ సభ్యులు,ఉప సర్పంచ్ వార్డుమెంబర్లు,పలువురు నాయకులు సహచర ఫీల్డ్ అసిస్టెంట్లు,

ఉపాధి హామీ శ్రామికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా సాయికిషోర్

ఆలమూరు,(పబ్లిక్ వ్యూ) జనవరి 26:;డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డి.సాయికిషోర్ ఎంపికయ్యారు. 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సాయికిషోర్ ను ఎంపిక చేసింది. ఆలమూరు మండలంలోని పెదపళ్ల ప్రాథమిక వైద్యాధికారిగా పనిచేస్తున్న సాయికిషోర్ అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ వైద్యాధికారి గా అవార్డు అందుకున్న డాక్టర్ సాయి కిషోర్ ను మండలంలోని పలువురు అభినందించారు.

ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడే

- శైవాగమ పండితులు కాళ్ళకూరి సూరిపండు
- వైభవంగా రథసప్తమి పూజలు

ఆలమూరు,(పబ్లిక్ వ్యూ) జనవరి 26::మాఘమాసం మొదటి ఆదివారం రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు లో మెట్టమీద శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలో భక్తులు వెలగల అప్పారెడ్డి దంపతుల యాజమాన్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు కి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక సత్కార పండితుడు, ప్రతిష్టాచార్య సూర్యోపాసకులు అయిన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరిపండు శివాచార్య, వారి సహచర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సూర్య మందిరంలో స్వామివారిని వేలాదిమంది దర్శించారు.శ్రీ సత్యసాయి సేవా సమితి, పోలీస్ శాఖ వారు, ఆరోగ్య కేంద్రంవారు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శైవాగమ పండితులు, ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాళ్ళకూరి సూరిపండు మాట్లాడుతూ మనకు అనునిత్యం కనిపించే ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడే అని ఆయన ఆరాధన వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మరో భక్తులు గంటా సురేష్, మిత్రబృందం ఆధ్వర్యంలో సుమారు 13వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ప్రో ఛాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి

గండేపల్లి, (పబ్లిక్ వ్యూ) జనవరి 26::ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ సతీష్ రెడ్డి అన్నారు.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఎం.బి.శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఏ.రమేష్,డా. ఎస్.రమాశ్రీ, డా. రవి తంగజన్ పాల్గొని ప్రసంగించారు. వందేమాతరం తో ప్రారంభమైన కార్యక్రమం జెండా వందనం అనంతరం క్యాంపస్ సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని వారి ఆశయ సాధనకు మన దేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థానంలో నిలపడమే సరైన నివాళి అని విద్యార్థులు,వక్తల ప్రసంగాలు సాగాయి. ముఖ్య అతిథి డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ డెబ్భై ఆరేళ్లు . . దాదాపు ఒక జీవితం!!. భారత రాజ్యాంగం ఒక జీవితాన్ని చూసింది.అయినా మన తండ్రులు జీవిత కాలం మన జీవితాలు గడిచిపోతున్నాయి.. భావితరాలు కూడా నడుస్తున్నాయి.. అయినప్పటికీ మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం అనే మాట్లాడుకుంటున్నాం.. తప్ప అభివృద్ధి చెందిన అని మాత్రం చెప్పలేకపోతున్న,..రాబోయే కాలంలో అయినా మీ అందరి కృషితో అభివృద్ధి చెందిన భారతదేశం అని గర్వముగా చెప్పుకునేలా చేసే బాధ్యత మీ విద్యార్థుల చేతులలో ఉంది అన్నారు.. మన భారతీయులందరూ సగర్వముగా తలయెత్తుకు జీవించేలా మనకు పరిపూర్ణమైన స్వేచ్ఛా,స్వాతంత్రం అందించిన మన దేశనాయకులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ పురోభివృద్ధికి పాటుపడాలని సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండాలని ప్రో.ఛాన్సలర్ డా.సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.వి.ఎస్ కుమార్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది, విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆలమూరు వెటర్నరీ ఏడీఏ డా. ఎల్.అనిత

ఆలమూరు, (పబ్లిక్ వ్యూ) జనవరి 26:గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆలమూరు వెటర్నరీ ఏ డి ఏ డాక్టర్ ఎల్ అనిత అందుకున్నారు. సోమవారం అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, వెటర్నరీ అధికారుల చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ ఎల్ అనితను మండలానికి చెందిన పలువురు అభినందించారు.

క్రాస్ రోడ్స్ లో జగన్ .. సజ్జల వైపా, విజయసాయి వైపా..

పబ్లిక్ వ్యూ డెస్క్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కోటరీ రగడ ఇప్పుడు బహిరంగ చర్చకు వచ్చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి జగన్ వెన్నంటే ఉండి, 2019 విజయపథంలో కీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి , జగన్‌కు దూరమయ్యారు. కానీ తాను జగన్ కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సంకేతాలు పంపుతున్నారు. కాకపోతే ప్రస్తుతం ఉన్న సజ్జల కోటరీని బయటకు పంపాలంటున్నారు. దీంతో జగన్ కు ఇప్పుడు కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు జగన్ 'ఏ-2'గా, పార్టీకి వెన్నెముకగా భావించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు దూరమయ్యారు. అయితే తాను జగన్‌కు దూరం కాలేదని, తనను జగన్ నుండి ప్రస్తుతం ఉన్న కోటరీ సభ్యులే దూరం చేశారని ఆయన బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సహా ప్రస్తుతం జగన్ చుట్టూ ఉన్న వారికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని, వారు జగన్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించడం పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలను సూచిస్తోంది. తనను తిరిగి పార్టీ బాధ్యతల్లోకి తీసుకుంటే కూటమిని విడగొట్టి, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతానని ఆయన చేస్తున్న ప్రకటన వైసీపీ శ్రేణుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.వైసీపీ క్షేత్రస్థాయి క్యాడర్‌లో విజయసాయిరెడ్డి పట్ల సానుకూలత కనిపిస్తోంది. 2019 ఎన్నికల సమయంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించిన ఘనత విజయసాయిరెడ్డిదేనని మెజారిటీ కార్యకర్తలు నమ్ముతున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలోని కోటరీ అనుసరించిన అతి విశ్వాసం, కార్యకర్తలను నేతలను దూరం చేసిన తీరే కారణమని క్యాడర్ బలంగా విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను జగన్ దృష్టికి వెళ్లకుండా అడ్డుకున్నారనే అపవాదు సజ్జల కోటరీపై బలంగా పడింది.ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన కూడలిలో ఉన్నారు. ఆయన ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి: ఒకటి, గడిచిన ఐదేళ్లుగా తన వెన్నంటే ఉండి, పార్టీ విధానాలను నడిపించిన సజ్జల. ప్రస్తుత కోటరీనే నమ్ముకుని ముందుకు సాగడం. రెండు, పాత మిత్రుడిని, వ్యూహకర్తను విశ్వసించి విజయసాయిరెడ్డికి మళ్లీ పగ్గాలు అప్పగించడం. అయితే, జగన్ సాధారణంగా తాను నమ్మిన వారిని వదులుకోవడానికి ఇష్టపడరని, కానీ ఇప్పుడు పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఆయన తన పంథాను మార్చుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోయిందనే వాదన ఉంది. మరోవైపు, సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అది కేవలం పాలనాపరమైన సలహాలకే పరిమితమైందని, రాజకీయ వ్యూహాల్లో ఆయన విఫలమయ్యారని పార్టీలోని ఒక వర్గం భావిస్తోంది. ఇప్పుడు విజయసాయిరెడ్డి నేరుగా సవాల్ విసురుతున్నందున జగన్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. ఇటువంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాలంటే కేవలం సామాజిక సమీకరణాలు మాత్రమే సరిపోవని, రాజకీయంగా చీలికలు తెచ్చే పక్కా వ్యూహాలు అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఉన్న పాత నెట్‌వర్క్, రాజకీయ చాణక్యం ఇప్పుడు పార్టీకి అవసరమని క్యాడర్ కోరుకుంటోంది. జగన్ తన కోటరీని ప్రక్షాళన చేయకుండా కేవలం ప్రజల్లోకి వెళ్తే ఫలితం ఉండదని, లోపల వ్యవస్థను మార్చాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో జగన్ కోటరీలో మార్పులు జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానిస్తే సజ్జల కోటరీ బయటకు పోవాల్సి ఉంటుంది. జగన్ ఇప్పటికీ మౌనంగానే ఉంటూ పరిణామాలు గమనిస్తున్నారు. విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రతిపాదన జగన్ హృదయాన్ని గెలుచుకుంటుందా లేక కోటరీ గోడలకు తగిలి వెనక్కి వస్తుందా అనేది వేచి చూడాలి.

గీతం చుట్టూ వివాదం...

పబ్లిక్ వ్యూ డెస్క్: విశాఖపట్నంలోని గీతం విద్యా సంస్థలకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా, జనవరి 30, 2026న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని అజెండాలో చేర్చడం వివాదానికి దారితీసింది. అది అప్పనంగా భూములు కట్టబెట్టడమేనని వైసీపీ సహా కొంత మంది సామాజికవేత్తలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇవి తమకు గతంలో కేటాయించినవేనని గీతం అంటోంది. సుమారు 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలని జీవీఎంసీ ప్రతిపాదించింది. విశాఖలోని అత్యంత ఖరీదైన రుషికొండ, ఎండాడ గ్రామాల్లోని సర్వే నంబర్లు 17/1, 17/28 వంటి చోట్ల ఈ భూములు ఉన్నాయి. గీతం సంస్థ 1980లలో స్థాపించబడింది. అప్పటి నుంచి వివిధ దశల్లో ప్రభుత్వం కేటాయించిన భూములతో పాటు, మరికొంత భూమిని సంస్థ తన అధీనంలో ఉంచుకుందని ఆరోపణలు ఉన్నాయి. సుమారు 4 దశాబ్దాలుగా ఈ భూములు ఆ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల చుట్టూ ఉన్న వివాదం ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో , గీతం సంస్థ సుమారు 40 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు కొన్ని ప్రహరీ గోడలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు కంచె వేసి ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా పెట్టారు. అక్కడ ప్రస్తుతం భూముల విలువ భారీగా పెరిగింది. విలువైన భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తక్కువ ధరకే లేదా ఉచితంగా క్రమబద్ధీకరించడంపై మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ వంటి మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, విద్యా సంస్థల అవసరాల దృష్ట్యా ఈ భూములను క్రమబద్ధీకరించాలని భావిస్తోంది. దీనిని జీవీఎంసీ కౌన్సిల్ అజెండాలో 15వ అంశంగా చేర్చారు. కౌన్సిల్ ఆమోదం పొందితే, ప్రభుత్వం నిర్ణయించిన క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి గీతం సంస్థ ఈ భూములను అధికారికంగా పొందవచ్చు.గీతం విద్యాసంస్థల యాజమాన్యం తమపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూనే ఉంది. సంస్థ ప్రతినిధుల ప్రకారం, గీతం క్యాంపస్ ఉన్న భూమిలో మెజారిటీ భాగం 1980వ దశకంలో అప్పటి ప్రభుత్వం నుంచి అధికారికంగా కేటాయించింది. విద్యాసంస్థల విస్తరణ కోసం అప్పట్లో భూములను ప్రభుత్వం కేటాయించిందని, తాము నిబంధనలకు విరుద్ధంగా ఏదీ నిర్మించలేదని వారు వాదిస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములకు సంబంధించి తమ వద్ద తగిన పత్రాలు ఉన్నాయని వారు కోర్టుకు సమర్పించారు. అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వారు వాదించారు. గీతం ఒక లాభాపేక్ష లేని విద్యాసంస్థగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని వారి వాదన. క్యాంపస్‌లో ఉన్న ఖాళీ స్థలాలు లేదా వివాదాస్పదంగా మారిన భూములు కూడా క్రీడా మైదానాలుగా, విద్యా సంబంధిత సౌకర్యాల కోసమే వాడుతున్నామని వారు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా సంస్థ ఆధీనంలో ఉన్న భూములను ఇప్పుడు ఆక్రమణలుగా పరిగణించడం సరికాదని వారి అభిప్రాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా సాంకేతిక కారణాల వల్ల భూమి కేటాయింపుల్లో లోపాలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వ జీవోల ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించి ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సంస్థ గతంలోనే సూచించింది. గీతం సంస్థ వాదన ప్రకారం, వారు ఏ భూమినీ ఉద్దేశపూర్వకంగా ఆక్రమించలేదు. 40 ఏళ్లుగా విద్యా సేవలు అందిస్తున్న సంస్థపై రాజకీయ కారణాలతోనే ఆరోపణలు వస్తున్నాయని, చట్టపరంగా తమకు హక్కులు ఉన్నాయని వారంటున్నారు. గీతం యాజమాన్యం రాజకీయ కుటుంబం. ప్రస్తుతం విశాఖ ఎంపీగా ఉన్న భరత్ విద్యాసంస్థ వ్యవహారాలు చూస్తున్నారు. మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్. ఆయన బాలకృష్ణ అల్లుడు కూడా. అంటే సీఎం చంద్రబాబుకు సమీప బంధువే. రాజకీయ కుటుంబం కావడంతో ఈ వ్యవహారంపై మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఆ భూముల దశాబ్దాలుగా విద్యా సంస్థ అవసరాలకు వాడుతున్నా ఆ విషయం ఎక్కడా బయటకు రాకుండా ఆరోపణలు చేస్తున్నారని భరత్ వర్గీయులు అంటున్నారు. మొత్తానికి ఈ వివాదం రాజకీయ మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది.

లోకల్ పోల్స్ కు జనసేన ప్లాన్

పబ్లిక్ వ్యూ డెస్క్: పార్టీ పెట్టినప్పటి నుంచి పవన్ స్ట్రాంగ్ ఓ నమ్మకం మీదే ఉంటూ వస్తున్నారు. 20 ఏళ్లు పోరాడటానికి కూడా సిద్ధం. కానీ వన్ స్టెప్ బ్యాక్ పాతుకు పోతామంటూ చెప్పుకొచ్చారు. ఎవరి మీదో ఆధారపడి..ఏ పార్టీ నుంచో లీడర్లు వస్తారని..ఆశపడట్లేదు. నాయకులు ఎక్కడి నుంచో రారు. కార్యకర్తలనే లీడర్లుగా తీర్చిదిద్దుతామంటున్నారు. అదే విషయంపై గత కొన్ని రోజులుగా సీరియస్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 21 అసెంబ్లీ, ఇద్దరు ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలు, ముగ్గురు మంత్రులు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో బలంగా ఉన్న పార్టీని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలని ఫిక్స్ అయిపోయారు. కూటమిలో భాగస్వామ్యంగా ఉంటూనే సొంతంగా బలపడేందుకు వ్యూహ రచన చేస్తున్నారు.అధికారం, విపక్షం అన్న తేడా లేకుండా.. రోల్ ఏదైనా పది కాలాల పాటు పార్టీ నిలబడాలని కలలు కంటున్నారు పవన్. ఇందుకోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పటిష్టతపై ఫోకస్ పెట్టి..పార్టీ కమిటీల నియామక ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. మార్చి 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం నాటికి కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టారు.పార్టీలో జరుగుతున్న కొన్ని అంతర్గత సంఘటనలపైనా పవన్ దృష్టి పెట్టారట. వీటిపై తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై జనసేన నేతలతో ఇటీవలే పవన్ సమావేశం నిర్వహించారు. కొందరు పార్టీ నేతల చుట్టూ ఉన్న వివాదాలు ఆర్థిక, వ్యక్తిగత ఘర్షణలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత, కుల విభేదాలు, వివాహేతర సంబంధాల విషయంలో జరుగుతున్న గొడవలపై పవన్ ఆరా తీసినట్లు ఇన్‌సైడ్ టాక్.అలాంటివన్నీ వ్యక్తిగత అంశాలుగా మాత్రమే చూడాలని..పార్టీ పరంగా వాటిపై యాక్షన్ తీసుకోవాలని పవన్ నేతలకు సూచించారు. అయితే ఇలాంటివన్నీ పార్టీకి ఆపాదించే కుట్ర జరుగుతుందని అలాంటి వాటిని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచిస్తున్నారు పవన్. అయితే పవన్ ఇంతలా పార్టీపై ఫుల్ ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం స్థానిక సంస్థల ఎన్నికలే అంటున్నారు నేతలు.సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు మాత్రమే తీసుకున్న పవన్..స్థానిక సంస్థల ఎన్నికల్లో..మెజార్టీ స్థానాలు తీసుకుని పట్టు సాధించేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. కూటమిలో భాగంగా జనసేనకు బలం ఉన్నచోట ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే యోచనలో ఉన్నారట. మార్చిలోపు పార్టీ నిర్మాణం పూర్తి చేసి..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలనేది పవన్ ఆలోచనగా చెబుతున్నారు.పొలిటిక్స్ ఈజ్ ఆల్‌వేస్ డైనమిక్స్. రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి మారుతూనే ఉంటాయి. పాలిటిక్స్ ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరు చెప్పలేని పరిస్థితి. పైగా ప్రజెంట్ పాలిటిక్స్ అయితే వేరే డిఫరెంట్. ఇవాళ ఓ పార్టీలో ఉన్న నేత రేపు ఏ పార్టీలో ప్రత్యక్షం అవుతారో..ఎందుకు పార్టీ మారుతారో అంతకంటే అర్థం కానీ పొలిటికల్ సినారియో ఈనాటిది. రాజకీయం అంటే అవసరాలు, ఇచ్చిపుచ్చుకోవడాలు అన్నట్లుగా మారిపోయిన సిచ్యువేషన్.కానీ జనసేన పుట్టుక వేరు. అది నడుస్తున్న తీరు వేరు. ఓ లక్ష్యం కోసం..రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్తుంటారు పవన్ కల్యాణ్. తానే రెండుచోట్ల ఓడినా..ఆయనెక్కడా తగ్గలేదు. ఆయన పార్టీ ఎక్కువ రోజులు ఉండదని విమర్శలు వచ్చినా..ఆయనెక్కడా తగ్గలేదు. పదవుల కోసం ఆరాటపడలేదు. కానీ పార్టీని మాత్రం లైమ్‌లైట్‌లో ఉంచుతూ వచ్చారు.ఎందుకంటే గతంలో ఎంతోమంది పార్టీలు పెట్టి కొన్ని రోజులు పాలిటిక్స్‌లో ఉండి తిరిగి బ్యాక్ టు పెవిలియన్ అయ్యావారున్నారు. కానీ పవన్ రూటు సెపరేటు. ఆయనదంతా ఫ్యూచర్ ప్లాన్. అధికారం, ప్రతిపక్షం అనే మాటల కంటే..మంచి కోసం మార్పు అనే లైన్‌లోనే పనిచేసుకుంటూ వస్తున్న సేనాని ఇప్పుడు సరికొత్త స్టెప్ వేస్తున్నారు.జనసేన అనేది అధికారం కోసం..అవసరాల కోసం ఏర్పడలేదని ప్రూవ్ చేసేందుకు..రాబోయే తరానికి మంచి నేతలను..మంచి రాజకీయ సంప్రదాయాలను అందించేలా ఫ్యూచర్ ప్లాన్ రెడీ చేశారట. అందుకు స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపోల్స్‌ను అస్త్రంగా మార్చుకోవాలని భావిస్తున్నారట సేనాని. పవన్ స్ట్రాటజీ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి.

మారుతోన్న నగరి లెక్కలు

పబ్లిక్ వ్యూ డెస్క్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం లో రాజకీయ వాతావరణం వేగంగా మారుతోంది. గత ఎన్నికల సమయంలో కనిపించిన సమీకరణాలకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితులు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ మార్పులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకురాలు రోజా రాజకీయ భవిష్యత్తుపై చర్చను మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నాయి. ఒకప్పుడు నగరి పరిసర మండలాల్లో రోజా పేరు బలంగా వినిపించేది. కానీ గత ఎన్నికలకు ముందే ఆమె ఉనికి తగ్గినట్టు కనిపించగా, ఇప్పుడు మరింత మౌనం నెలకొన్నట్టు రాజకీయ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి.నగరి నియోజకవర్గంలో నింద్ర , విజయపురం , నగరి , పుత్తూరు, వడమాలపేట వంటి మండలాలు ఉన్నాయి. వీటిలో గత ఎన్నికలకు ముందు వరకు నింద్ర, వడమాలపేటల్లో రోజాకు గట్టి మద్దతు ఉందనే భావన ఉండేది. మంత్రిగా ఉన్న రోజుల్లో కూడా ఆమె ఈ రెండు మండలాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారని స్థానికులు గుర్తు చేస్తారు. తరచూ పర్యటనలు, కార్యక్రమాల నిర్వహించడం వల్ల ఇవే తన బలం ఉన్న ప్రాంతాలుగా రోజా చెప్పుకొనేవారు.నగరి మండలంలో పరిస్థితి మాత్రం సమంగా ఉండేది. అభిమానులు ఉన్నప్పటికీ వ్యతిరేకత కూడా అదే స్థాయిలో ఉండేది. విజయపురం, పుత్తూరులో అయితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. అక్కడ వైసీపీ వర్గాలు రెండు గ్రూపులుగా విడిపోయాయి. ఈ పరిణామాలు గత ఎన్నికలకు ముందే మొదలయ్యాయి. అదే సమయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభావం ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండటం కూడా రోజాకు సవాలుగా మారింది. ఈ కారణాల వల్ల ఆమె నింద్ర, వడమాలపేటలపైనే ఎక్కువగా ఆధారపడినట్టు కనిపించింది.అయితే తాజా రాజకీయ పరిణామాలు ఈ రెండు మండలాల్లో కూడా మార్పు వస్తున్నాయనే సంకేతాలు ఇస్తున్నాయి. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నియోజకవర్గం అంతటా చురుకుగా పర్యటిస్తున్నారు. తమకు బలం ఉన్న ప్రాంతాలతో పాటు బలహీనంగా ఉన్న మండలాలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ఆయన వ్యూహంగా కనిపిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేయడం, సమస్యలపై వెంటనే స్పందించడం వల్ల ప్రజల్లో ఆయన పట్ల అనుకూలత పెరుగుతోందని అంటున్నారు.ఇదే సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కూడా ఊపందుకున్నాయి. ఈ పరిణామాల ప్రభావంతో గతంలో రోజాకు అంతో ఇంతో మద్దతు కనిపించిన నింద్ర, వడమాలపేటల్లో ఇప్పుడు ఆమె పర్యటనలకు పెద్దగా స్పందన లేకపోతున్నట్టు చర్చ సాగుతోంది. ఒకప్పుడు కనిపించిన స్వాగతాలు, హడావిడి ఇప్పుడు తగ్గినట్టు స్థానిక రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ మారుతున్న రాజకీయ సమీకరణాలు వచ్చే ఎన్నికల నాటికి ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. నగరి నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు రోజా రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయా? లేక ఆమె మళ్లీ తన పాత బలాన్ని సమీకరించగలుగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాల్సి ఉంది. కానీ ప్రస్తుతానికి మాత్రం నగరిలో రాజకీయ గాలి మారుతోందన్న మాట వినిపిస్తోంది.

'మై బ్రిక్ - మై అమరావతి ' స్ఫూర్తితో..

పబ్లిక్ వ్యూ డెస్క్: అమరావతి నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి రాజధాని నిర్మాణంలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తోంది. ఇందులో భాగంగా రాజధాని అమరావతి నిర్మాణం కోసం విరాళాలు సేకరించాలని నిర్ణయించింది. అమరావతికి విరాళాలు అందించాలనుకునే వారికోసం సీఆర్డీఏ వెబ్ సైట్‌లో క్యూఆర్ కోడ్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అమరావతి అభివృద్ధి కోసం ఆన్‌లైన్ ద్వారా విరాళాలు అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో విరాళాల సేకరణ ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డిజిటల్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ ప్రారంభించింది. రాజధాని నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలనుకునే దాతల కోసం "crda.ap.gov.in" తన అధికారిక వెబ్‌సైట్ ఏపీసీఆర్‌డీఏ.ఏపీ.జీఓవీ.ఇన్ లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఆన్ లైన్ విధానంలో విరాళాల సేకరణ కోసం సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో 'డొనేట్ ఫర్ అమరావతి' అనే ఆప్షన్ తెచ్చారు. ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. అమరావతికి విరాళాలు అందించాలనుకునే దాతలు గూగుల్ పే, ఫోన్ పే లేదా పేటీఎం వంటి ఏదైనా యూపీఐ యాప్ ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా సీఆర్డీఏ బ్యాంక్ ఖాతాకు నిధులను పంపవచ్చు.మరోవైపు గతంలోనూ అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. 2015లో రాజధాని నిర్మాణం కోసంపై బ్రిక్ - మై అమరావతి' కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో ఒక్కో ఈ-ఇటుక ధరను రూ. 10 గా నిర్ణయించగా, సామాన్యుల నుంచి సంపన్నుల వరకు వేలాది మంది స్పందించారు. ఎన్నారైలు సైతం ఈ - ఇటుకలను కొనుగోలు చేసి అమరావతి పట్ల తమ మమకారాన్ని చాటుకున్నారు. ఇప్పుడు మళ్ళీ అదే స్ఫూర్తిని రగిలించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.మరోవైపు ప్రస్తుతం అమరావతిలో తొలి విడత నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అటు కేంద్రం నుంచి, ప్రపంచ బ్యాంకు ద్వారా అమరావతికి రూ. 15,000 కోట్ల నిధులు అందుతున్నాయి. అలాగే ఏడీబీ వంటి బ్యాంకుల నుంచి కూడా రుణాలు స్వీకరిస్తారు. అలాగే ఇటు ప్రజల నుంచి వచ్చే విరాళాలను రాజధాని మౌలిక సదుపాయాల కోసం వినియోగించనున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న అమరావతి ప్రజా రాజధానిగా ప్రజల భాగస్వామ్యం ఉండేలా ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోంది.

ముందుకు సాగని అక్రమ ఆస్తుల కేసు

పబ్లిక్ వ్యూ డెస్క్: వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సిబిఐ కేసుల విచారణ ప్రారంభం కాలేదు ఎందుకు? తెలుగుదేశం పార్టీ పట్టుబడటం లేదా?? కేంద్రం పట్టించుకోవడం లేదా? జగన్ విషయంలో బీజేపీ సానుకూల వైఖరితో ఉందా? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. అయితే జగన్మోహన్ రెడ్డి పై నమోదైన కేసుల విషయంలో జాప్యం జరుగుతుండడం వెనుక.. చట్టంలో ఉన్న లొసుగులే ప్రధాన కారణం. ఎందుకంటే వరుసగా జగన్మోహన్ రెడ్డి విషయంలో డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు అవుతూనే ఉన్నాయి. అందుకే ఈ కేసు విచారణలో తాత్సారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎంత మాత్రం రాజకీయ కోణం లేదన్నది విశ్లేషకుల మాట. తాజాగా దాల్మియా కంపెనీ దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ తో ఇది స్పష్టం అవుతోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు అన్నది జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ఆరోపణ. దానిపైనే 11 సిబిఐ కేసులతో పాటు తొమ్మిది ఈడీ కేసులు నమోదయ్యాయి. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కూడా జరిగింది. దాదాపు 16 నెలల పాటు ఆయన రిమాండ్ ఖైదీగా కూడా ఉండిపోయారు. తరువాత బెయిల్ పై బయటకు వచ్చారు. గత 14 సంవత్సరాలుగా ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. కానీ ఆయన కేసులు మాత్రం విచారణకు నోచుకోవడం లేదు. దీనికి డిశ్చార్జ్ పిటిషన్లే కారణమని తెలుస్తోంది. అప్పట్లో ఓ 70 మంది వరకు జగన్మోహన్ రెడ్డి కేసుల్లో నిందితులుగా ఉన్నారు. పేరు మోసిన కంపెనీలు సైతం అప్పుడు క్విడ్ ప్రోకో భాగంగా జగన్మోహన్ రెడ్డి కంపెనీలలో పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ అభియోగాలను మోపింది. అయితే జగన్మోహన్ రెడ్డి కేసులతో తమకు సంబంధం లేదని.. తమ పేరును తొలగించాలని కోరుతూ ఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తలు కోర్టుల్లో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. దాని ఫలితంగానే జగన్మోహన్ రెడ్డి కేసులు విచారణకు రాకుండా ఆగిపోతున్నాయి అనేది సిబిఐ వాదన.దాల్మియా సిమెంట్స్ సంస్థ డిశ్చార్జ్ పిటిషన్ను దాఖలు చేసింది. తమకు ఎంత మాత్రం జగన్మోహన్ రెడ్డి కేసుతో సంబంధం లేదని కోర్టులో వాదనలు వినిపించింది. అయితే సిబిఐ సైతం గట్టి వాదనలే వినిపించింది. జగన్మోహన్ రెడ్డి కంపెనీలలో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడులు పెట్టడంపై కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. భారతి సిమెంట్స్ లో దాల్మియా కంపెనీ పెట్టుబడులు ఉన్నాయని వాదించింది. భారతి సిమెంట్స్ అనేది ముందుగా ఏర్పాటు కాలేదు. రఘురామ సిమెంట్స్ కంపెనీ పేరిట ఉన్న పరిశ్రమను వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి కొనుగోలు చేశారు. అయితే అంతకు ముందే రఘురామా కంపెనీలో షేర్స్ కొనుగోలు చేసింది దాల్మియా. అయితే తరువాత భారతి సిమెంట్ సైతం షేర్స్ కొనుగోలు చేసింది. భారతీయ సిమెంట్స్ కంటే దాల్మియా ఎక్కువ కోట్ చేసింది. అంటే రఘురామ సిమెంట్స్ ద్వారా ప్రయోజనాలు పొందాలనుకుంది. అయితే అప్పట్లో క్విడ్ ప్రో లో భాగంగానే దాల్మియా 95 కోట్ల రూపాయలు భారతి సిమెంట్స్ లో పెట్టుబడులు పెట్టింది. అయితే అప్పట్లో దాల్మియా సిమెంట్స్ కొన్ని రకాల పెట్టుబడులు పెట్టడం ద్వారా అప్పటి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందింది అన్నది సిబిఐ వాదన. అయితే భారతి సిమెంట్స్ ను ఓ విదేశీ కంపెనీకి విక్రయించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇంకా ఉత్పత్తి ప్రారంభం కాక మునుపే భారతి సిమెంట్స్ ను 145 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది విదేశీ సంస్థ. అయితే భారతి సిమెంట్స్ లో దాల్మియా కంపెనీ పెట్టిన పెట్టుబడులను ఈ అమ్మకం ద్వారా వచ్చిన మొత్తంతో సెటిల్ చేశారని చెబుతోంది దాల్మియా. అయితే దీనిపై సీబీఐ కోర్టులో దాల్మియా కంపెనీ డిశ్చార్జ్ పిటిషన్ కొట్టివేతకు గురైతే హైకోర్టును ఆశ్రయిస్తుంది. గత 14 సంవత్సరాలుగా ఇటువంటి డిస్చార్జ్ పిటిషన్లతోనే జగన్మోహన్ రెడ్డి కేసులు పెండింగ్లో ఉండిపోయాయి. అంతే తప్ప దీనికి రాజకీయ కారణాలు లేవు.

నిఖిల్.. ప్రతీసారి ఇలానే..



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్ గ్రాఫ్ గమనిస్తే ఒక వింతైన, ఆసక్తికరమైన సెంటిమెంట్ కనిపిస్తుంది. సాధారణంగా సినిమా వాయిదా పడితే అంచనాలు తగ్గిపోతాయని, నెగిటివ్ బజ్ వస్తుందని అందరూ భయపడతారు. కానీ నిఖిల్ విషయంలో మాత్రం కథ పూర్తిగా రివర్స్. ఆయన సినిమా ఎప్పుడు లేట్ అయితే అప్పుడు అది బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తోంది. 'స్వామిరారా' సినిమా నుండి మొదలైన ఈ 'డిలే' సెంటిమెంట్ ఇప్పటికీ కంటిన్యూ అవుతుండటం విశేషం.

నిఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'స్వామిరారా' విడుదల కావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. చాలా కాలం ల్యాబ్‌లోనే ఉండిపోయిన ఆ సినిమా తీరా థియేటర్లకు వచ్చాక సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత వచ్చిన 'కార్తికేయ', 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రాలు కూడా అనుకున్న సమయానికి రాకుండా వాయిదా పడినా సరే, బాక్సాఫీస్ దగ్గర మాత్రం నిఖిల్ కు మంచి వసూళ్లు తెచ్చిపెట్టాయి. ఈ క్రమంలో నిఖిల్ సినిమాల వాయిదా అనేది ఒక పాజిటివ్ సైన్ గా మారిపోయింది. ముఖ్యంగా 'అర్జున్ సురవరం' సినిమా పరిస్థితి చూస్తే ఈ సెంటిమెంట్ ఎంత స్ట్రాంగ్ గా ఉందో అర్థమవుతుంది. దాదాపు ఏడాదిన్నర కాలం వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ, చివరికి థియేటర్లలోకి వచ్చి హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అయిన 'కార్తికేయ 2' కూడా అనేకసార్లు వాయిదా పడి రిలీజ్ అయ్యింది. ఫలితం ఏంటో మనందరికీ తెలిసిందే. అలాగే 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', '18 పేజెస్' కూడా ఇదే బాటలో నడిచి నిఖిల్ ఖాతాలో హిట్లుగా చేరాయి.ప్రస్తుతం నిఖిల్ తన 20వ చిత్రం 'స్వయంభూ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా ఫిబ్రవరిలో రిలీజ్ కావాల్సి ఉన్నా, గ్రాఫిక్స్ పనుల కోసం ఏప్రిల్ 10కి వాయిదా పడింది. గ్రాండ్ విజువల్స్ కోసం మేకర్స్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు నిఖిల్ పాత సెంటిమెంట్‌ను గుర్తు చేస్తోంది. సినిమా లేట్ అయింది కాబట్టి ఈసారి కూడా పక్కా హిట్ కొట్టబోతున్నారనే చర్చ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో మొదలైంది.ఈ సెంటిమెంట్ వెనుక అసలు రహస్యం నిఖిల్ తీసుకునే జాగ్రత్తలే అని చెప్పాలి. సినిమా అవుట్‌పుట్ సంతృప్తికరంగా లేకపోతే ఆయన రిలీజ్ చేయడానికి అస్సలు ఒప్పుకోరు. క్వాలిటీ కోసం ఎంత కాలమైనా వెయిట్ చేయడం ఆయనకు అలవాటు. అందుకే లేట్ అయినా సరే, థియేటర్లో ఆడియన్స్ కు ఒక పర్ఫెక్ట్ సినిమా అందుతుంది. నేటి జనరేషన్ ఆడియన్స్ కూడా కంటెంట్ బాగుంటే సినిమా ఎప్పుడు వచ్చినా ఆదరిస్తారని నిఖిల్ సినిమాలు ప్రూవ్ చేస్తున్నాయి.సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న రాబోతున్న 'స్వయంభూ'పై భారీ అంచనాలు ఉన్నాయి. గ్రాఫిక్స్ కోసం తీసుకున్న ఈ ఎక్స్‌ట్రా టైమ్ సినిమాకు ఏ రేంజ్ లో హెల్ప్ అవుతుందో చూడాలి. నిఖిల్ తన కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో తీస్తున్న ఈ మూవీ, తన డిలే సెంటిమెంట్ ను కంటిన్యూ చేస్తూ మరోసారి రికార్డులు తిరగరాయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ వారియర్ కథ ఏప్రిల్ లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

రోహిత్‌ను వెనక్కి నెట్టి సూర్య టాప్‌కు.. కెప్టెన్సీలో టీమిండియా కెప్టెన్ వరల్డ్ రికార్డ్

పబ్లిక్ వ్యూ డెస్క్: సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా టీ20 జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తుంది. రోహిత్ శర్మ తర్వాత భారత టీ20 పగ్గాలు చేపట్టిన సూర్య జట్టును సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నాడు. ఒక్క సిరీస్ కూడా ఓడిపోకుండా జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఆడేది సొంతగడ్డపై అయినా.. విదేశీ గడ్డపై అయినా భారత టీ20 జట్టును ఓడించాలంటే ప్రపంచంలోని ఏ జట్టుకైనా శక్తికి మించిన పని.

రెండేళ్లుగా ఇండియా టీ20 ఫార్మాట్ లో తిరుగు లేని జట్టుగా నిలిచింది. ముఖ్యంగా సూర్య కుమార్ యాదవ్ సారధ్యంలో జట్టు ఓ రేంజ్ లో ఆడుతుంది. కెప్టెన్సీ చేపట్టినప్పటి నుంచి బ్యాటర్ గా విఫలమైన సూర్య నాయకత్వంతో జట్టుకు విజయాలను అందిస్తూనే ఉన్నాడు.

సూర్య కెప్టెన్సీలో ఇండియా ఆసియా కప్ గెలుచుకుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి అక్కడ 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 2-1 తేడాతో జయభేరి మోగించింది. 2025 ఏడాది చివర్లో సౌతాఫ్రికాపై ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 3-1 తేడాతో నెగ్గింది. ప్రస్తుతం న్యూజిలాండ్ తో జరుగుతున్న 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ఇండియా రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఆదివారం (జనవరి 25) కివీస్ తో జరిగిన మ్యాచ్ లో ఇండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సూర్య ఖాతాలో ఒక వరల్డ్ రికార్డ్ వచ్చి చేరింది. అంతర్జాతీయ టీ20 కెప్టెన్ గా తొలి 40 మ్యాచ్ ల్లో అత్యధిక మ్యాచ్ లు గెలిపించిన కెప్టెన్ గా సూర్య రికార్డ్ సృష్టించాడు. ఇండియా టీ20 కెప్టెన్ గా సూర్య 40 మ్యాచ్ ల్లో 32 విజయాలను అందించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (31), ఆఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గహార్ ఆఫ్ఘన్ (31) లను వెనక్కి నెట్టాడు. వరల్డ్ కప్ ముందు ఇండియాకు విజయాలను అందించడమే కాదు టాప్ ఇన్నింగ్స్ ఆడుతూ సూపర్ ఫామ్ లోకి వచ్చాడు. ఇటీవలే కివీస్ తో ముగిసిన మూడు టీ20 మ్యాచ్ ల్లో సూర్య బ్యాటింగ్ లోనూ చెలరేగాడు. మరి కెప్టెన్ గా సూర్య మరిన్ని రికార్డ్స్ బ్రేక్ చేస్తాడో చూడాలి.

శాంసన్‌కు చెక్.. వరల్డ్ కప్‌లో టీమిండియా ఓపెనర్లుగా ఆ ఇద్దరూ ఫిక్స్

2026 వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ఓ వైపు న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరుగుండగానే మరోవైపు వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరనే విషయంలో చర్చ సాగుతోంది. వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..

పబ్లిక్ వ్యూ డెస్క్:న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన మూడు టీ 20 మ్యాటిక్ ల సిరీస్ లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్ ల్లో కలిపి 16 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు. మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

ప్లేయర్ అంటే ఇలా ఉండాలి: వెనక్కి డైవ్ చేస్తూ పాండ్య సూపర్ మ్యాన్ క్యాచ్..

పబ్లిక్ వ్యూ డెస్క్:న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తన ఫీల్డింగ్ విన్యాసాలతో ఆశ్చర్యపరిచాడు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఒక స్టన్నింగ్ క్యాచ్ లో మైండ్ పోగొట్టాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ లోనే ఈ సీన్ చోటు చేసుకుంది. హర్షిత్ రానా వేసిన బంతిని కాన్వే మిడాఫ్ దిశగా ఆడాడు. టైమింగ్ మిస్ కావడంతో బంతి అక్కడే గాల్లో లేచింది. మిడాన్ లో ఫీల్డింగ్ చేస్తున్న పాండ్య వెనక వైపు నుంచి డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. హార్దిక్ పాండ్య పట్టిన క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో తొలి ఓవర్ లో అద్భుతమైన క్యాచ్ అందుకున్న పాండ్య రెండో ఓవర్లో ఒక వికెట్ తీసుకున్నాడు. క్రికెట్ లో 3ఙ ప్లేయర్ అంటే ఎలా ఉండాలో పాండ్య చూపించాడు. బ్యాటింగ్ లో అవకాశం వచ్చినప్పుడు దుమ్ములేపే పాండ్య బౌలింగ్ లోనూ రాణిస్తున్నాడు. ఈ రెండింటితో పాటు తన ఫీల్డింగ్ విన్యాసాలతో అబ్బురపరుస్తున్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా విశ్వరూపం చూపించింది. ప్రత్యర్థి కివీస్ ను పసికూనగా మార్చేసి చిత్తుచిత్తుగా ఓడించారు. 154 పరుగుల టార్గెట్ ను కేవలం 10 ఓవర్లలోనే ఫినిష్ చేశారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (20 బంతుల్లో 60: 7 ఫోర్లు, 5 సిక్సర్లు), కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (26 బంతుల్లోనే 57: 6 ఫోర్లు, 3 సిక్సర్లు) విశ్వ రూపం చూపించి కివీస్ కు ఘోరమైన పరాభవాన్ని మిగిల్చారు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. బౌలింగ్ లో బుమ్రా, బిష్ణోయ్ చెలరేగేడంతో పాటు బ్యాటింగ్ లో అభిషేక్ చుక్కలు చూపించి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇండియా మూడు వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలిచింది. ఈ విజయంతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను ఇండియా మరో రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act) PRGI No: APTEL/2023/88653